ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక

# రచన

ఇంటింటి పత్రిక

ఏప్రిల్ 2004

100 పేజీలు

రు. 20/- :: US $ 6



## కార్టూన్ పోటీ ఫలితాలు

### రు. 10,000/-ల బహుమతులు పొందిన కార్టూన్‌లు

### పాతికేళ్ళ తెలుగు సాహిత్యంలో హాస్యం :: పన్నాల సుబ్రహ్మణ్య భట్టు

# డా. ఉన్నవ గోపాలకృష్ణ (రవి) స్మారక కథల పోటీ

# రు. 25,000/- బహుమతులు!

డా. ఉన్నవ గోపాలకృష్ణ (రవి) 11-8-1939న జన్మించారు. 06-02-2004న స్వర్గస్థులయారు. ఆయన మంచి సాహితీ ప్రియుడు. తెలుగులో వ్రేళ్ళ మీద లెక్కించదగిన కథకుల్లో ఒకరైన 'చాసో'గారి కథలంటే ఆయనకు మక్కువ ఎక్కువ. తన సోదరుని అభిరుచికి అనుగుణంగా కథల పోటీ నిర్వహించాలని సుప్రసిద్ధ కథా, నవలా రచయిత్రి శ్రీమతి విజయలక్ష్మీ రామకృష్ణన్‌గారు సంకల్పించారు.

తెలుగు కథాసాహిత్యాన్ని సుసంపన్నం చేయబూనిన ప్రయత్నాలలో ఇది మరొక ముందడుగు. కథకులందరూ ఇతోధికంగా కృషి సల్పి ఈ పోటీ ద్వారా మరిన్ని గొప్ప కథలను తెలుగు పాఠకులకు అందించాలన్నది అభిలాష!

**కథల పోటీకి సూచనలు :**

- న్యాయనిర్ణేతల తుది నిర్ణయం ఆధారంగా బహుమతి మొత్తాలను నిర్ణయించడం జరుగుతుంది.
- కథా వస్తువు ఏదైనా కావచ్చు. సమకాలీన జీవితాన్ని, మానవత్వపు విలువల్ని ప్రస్ఫుటింపజేసేవిగా ఉండాలన్నది అభిమతం.
- కథా వస్తువుని బట్టి కథ నిడివి ఉండడం సహజం. అయితే 10 పేజీలకు మించకుండా ఉంటే బావుంటుంది.
- బహుమతి పొందిన కథలు కాక, మా పరిధుల మేరకు, ప్రచురణార్హం అనుకున్న కథలు 'రచన'లో సాధారణ ప్రచురణకు అంగీకరింపబడతాయి.
- తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామా గల కవర్లను జత చేసిన కథలు మాత్రమే, ప్రచురణకు అంగీకరింపబడని సందర్భంలో, త్రిప్పి పంపబడతాయి.
- బహుమతి పొందిన కథల వివరాలు, వాటి ప్రచురణ ఆగస్టు 2004 'రచన'లో.

కథలు పంపాల్సిన చిరునామా :

**'రచన' ఇంటింటి పత్రిక**

1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్- 500 044.

## కథలు అందాల్సిన చివరి తేదీ : 01 జూన్ 2004

సంపుటి : 4
సంచిక : 1
ఏప్రిల్ : 2004

ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం : **అమరప్రేమ జంట కులీ కుతుబ్‌షా, భాగమతి** చిత్రకారుడు : **బాలి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ) : 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

**సంపాదకీయం..... 5**

## కథలు

కథాపీఠం :: చేదుపాట - బి. విజయ ... 27
అనువాద కథ : రేఖ ... 43
- ఉర్దూ: తారిక్ ఛత్తారి
- తెలుగు : కొండా కోటిరెడ్డి
మరబొమ్మలు - పి.ఎన్. బాల ... 61
తొలిమంచు దెబ్బ - డా. ఎ. సుబ్బారావు ... 65
కథాప్రహేళిక : : బతుకు బండి ... 79
- డా. శ్రీమతి కొరారి వాణీ చలపతిరావు

## సీరియల్ రచనలు

సీత (ఉత్తర ఖండము)
- విశ్వనాథ అచ్యుతదేవరాయలు ... 19
శ్రీరాముని దయచేతను... - వసుంధర ... 46
పసిడి మనసులు - జి. జానకీశాస్త్రి ... 87
సైన్సు నడచిన బాట - డా॥ కవనశర్మ ... 92

## ప్రత్యేక రచన

పాతికేళ్ల తెలుగు సాహిత్యంలో హాస్యం ... 72
- పన్నాల సుబ్రహ్మణ్య భట్టు

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ - అవసరాల రామకృష్ణారావు ... 8
సాహితీవైద్యం - వసుంధర ... 36
చిన్ని Noteలో ఎన్నెన్నో.... ... 96
- అవసరాల రామకృష్ణారావు
చార్మినార్ కబుర్లు - యామిజాల రాజీవ ... 98

## కవితాలంకారికులు

ఎస్. మునిసుందరం ... 99

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు



## కార్టూన్ పోటీ...

ఫలితాలు ... 3
న్యాయనిర్ణేతల విశ్లేషణ ... 11
కార్టూనిస్టుల పరిచయాలు ... 14

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

అలనాడు ద్రోణాచార్యునికి పరోక్ష శిష్యుడు ఏకలవ్యుడు ఒక్కడే! గత అర్ధ శతాబ్దంగా తెలుగు వారిని అలరిస్తున్న అసమాన చిత్రకారుడు శ్రీ బాపుగారికి ఏకలవ్య శిష్యులు వందల సంఖ్యలో ఉన్నారు – ఇంకా ఇంకా ఉంటూనే ఉంటారు, రాబోయే కాలంలో.

ఆనాడు ద్రోణుడు కరుడు గట్టిన స్వార్థబుద్ధితో గురుదక్షిణ(?) అడిగి ఏకలవ్యుని నిర్వీర్యుణ్ణి చేశాడు. తన బొమ్మలను మక్కికి మక్కీ బాహాటంగా తస్కరించి పబ్బం గుడుపుకుంటూన్న వారిని నిండు మనస్సుతో ఆశీర్వదించడం బాపుగారి ఔన్నత్యానికి నిదర్శనం. ఏ ఒక్క ఏకలవ్యునీ గురుదక్షిణ కోరకపోగా, వారు మంచి విద్యా పాటవాన్ని ప్రదర్శించినప్పుడు స్వదస్తూరీతో ఉత్తరం రాసి అభినందించి, ప్రోత్సహించడం వారికి ఆనందం, ఇష్టం! అది తెలుగు కార్టూనిస్టులు గత జన్మలో చేసుకున్న పుణ్యఫలం.

అర్ధ శతాబ్దంగా తెలుగు కార్టూన్‌కి చిరునామా బాపుగారు. ఆయన విద్యాపాటవాన్ని అనుకరించి కొంత సఫలత పొందినవారు ఉండి ఉండవచ్చుగాని ఆయన తర్వాత ఫలానా అని స్వంత ముద్ర పడినవారు లేకపోవడం విచారకరం. అందుకు కారణం ఒక్కటే – ఆయన కార్టూన్లను మళ్ళీ మళ్ళీ.... మళ్ళీ మళ్ళీ.... మసిబూసి మారేడు కాయను జేసినట్లు అన్న చందంగా ఏకలవ్యులు అనుకరించడమే! ఆ ప్రభావం నుంచి బైటపడి తమదైన బాటను ఎంచుకున్ననాడు తెలుగు వారికి మరికొందరు బాపులు లభించగలరేమో! – ఏమో, అది అత్యాసేమో! భవిష్యత్తు మాత్రమే జవాబు ఇవ్వగలదు.

అలాంటి అవకాశం వస్తుందేమో అన్న చిన్న ఆశ కలిగింది – కార్టూన్ పోటీకి అందిన కార్టూన్లను చూసినప్పుడు. ఏ పోటీలో అయినా ఒకరికి ఒక బహుమతి ఇవ్వడమే మనం చూస్తుంటాం. అందుకు కారణం వాటి సృష్టికర్తల పేర్లను కూడా పరిశీలకులు గమనించడం. మేం నిర్వహించిన ఈ కార్టూన్ పోటీలో న్యాయనిర్ణేతలు కేవలం కార్టూన్‌లనే పరిశీలించే అవకాశం కలిగింది – కార్టూనిస్టుల పూర్తి పేర్లు, చిరునామాలు న్యాయనిర్ణేతలకు తెలియని కారణంగా. వారు కేవలం కార్టూన్‌లనే పరిశీలించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది. అందుకే కొందరు కార్టూనిస్టులకు ఒకటి కన్నా ఎక్కువ (ఐదు దాకా) బహుమతులు లభించాయి.

ఈ కార్టూన్ పోటీ మన కార్టూనిస్టులందరికీ కొత్త ఉత్సాహాన్నిస్తుందనీ, తెలుగు కార్టూన్ మరింత దేదీప్యమానంగా వెలుగొందుతుందనీ ఆశించడం అత్యాశ కాబోదు గదా!

**137**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# శ్రీ తారణ నామ సంవత్సర ఉగాది కార్టూన్ పోటీ ఫలితాలు

## రు. 10,000/-లు బహుమతులు పొందిన వ్యంగ్య చిత్రకారులు

ప్రథమ బహుమతి : రు. 1,500/-


బి. హరి వెంకట రమణ (హైదరాబాద్)

ద్వితీయ బహుమతి : రు. 1,000/-


పి. సాయికృష్ణ (కొవ్వూరు)

ద్వితీయ బహుమతి : రు. 1,000/- + 3 ప్రోత్సాహక బహుమతులు : రు. 100/- చొప్పున


వి. గోపాలకృష్ణ (హైదరాబాద్)

ద్వితీయ బహుమతి : రు. 1,000/- + తృతీయ బహుమతి : రు. 700/- + 3 ప్రోత్సాహక బహుమతులు : రు. 100/- చొప్పున



యం.యం. మురళి (సికింద్రాబాద్)

తృతీయ బహుమతి : రు. 700/- + 3 ప్రోత్సాహక బహుమతులు : రు. 100/- చొప్పున



వి. కృష్ణ కిషోర్ (విజయవాడ)

ప్రోత్సాహక బహుమతులు : రు. 100/- చొప్పున :

ఆర్. శ్రీ శాంతి (విశాఖపట్నం), పి. రామకృష్ణారావు (నెల్లూరు), బోలెం సత్యనారాయణ (చిన ఓగిరాల), పగడాల బాల కోటేశ్వరరావు (విజయవాడ), ఎస్.టి. రామాచారి (అనంతపూర్), ఎస్. శంకర్ (అల్ ఆయిన్, యు.ఎ.ఇ.), మంత్రవాది శేఖర్ (హైదరాబాద్), కె. భగవాన్‌రెడ్డి (రావులపాలెం), పడాల శ్రీనివాసులు (కొవూరు), కె. సీతారామారావు (విజయనగరం), టి. శ్రీనివాసులు (హైదరాబాద్), అడ్డూరి వెంకటరమణ (విజయవాడ), మొగల్ హఫీజ్ బేగ్ (రోషన్ మొగల్) (నెల్లూరు), రావెళ్ళ శ్రీనివాసరావు (విజయవాడ), వి. చంద్రశేఖరరావు (రాజమండ్రి), టి.వి.ఎస్. రామప్రసాద్ (నెల్లూరు), ఎన్. హరికృష్ణ (చాగల్లు), పురం విజయకుమార్ (సుల్తానాబాద్), బి. విజయవర్ధన్ (బెంగుళూరు).

*బహుమతి విజేతలకు రచనాభినందనలు.*

***ఈ కార్టూన్ పోటీలో పాల్గొని విజయవంతం చేసిన***

***వ్యంగ్య చిత్రకారులందరికీ పేరు పేరునా కృతజ్ఞతాభివందనాలు! - సం.***

# కార్టూనిస్టులకు ప్రత్యేకం!

## ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్

రచయితయినా, కార్టూనిస్టయినా తమ కళాసృష్టిలో భావ ప్రకటనా చాతుర్యాన్ని ప్రకటించలేకపోవడానికి ఒక కారణం.... భావ ప్రకటనా స్వేచ్ఛ లేదనిపించే పరిస్థితులుండడం కావచ్చు.

తీవ్రతలో స్థాయీ బేధం ఉండొచ్చుగానీ, ఇది ప్రపంచ దేశాలన్నింటిలోనూ వ్యక్తీకృతం కాని సమస్యే!

### ఉత్తర రచన

కార్టూనిస్టులకు సంబంధించినంతవరకూ - వేధింపులకు గురైన ఎడిటోరియల్ కార్టూనిస్టుల గాథలు కోకొల్లలు. ఎడిటోరియల్ కార్టూనిస్టులను ప్రపంచ వ్యాప్తంగా శక్తివంతుల్ని చేయడమే ప్రధాన ధ్యేయంగా, వారి హక్కులను కాలరాసి అణిచివేతలకు గురిచేసే రాజకీయ శక్తుల నుంచి రక్షణ కల్పించే దిశగా కృషి చేస్తోంది. "కార్టూనిస్ట్స్ రైట్స్ నెట్‌వర్క్".

వెబ్‌సైట్లో - కార్టూనిస్టులపై వేధింపులని ప్రస్తావించడం, అభిప్రాయాలకు విస్తృత ప్రచారం కల్పించడం, శిక్షలకు గురైన కార్టూనిస్టుల కుటుంబాలకు చేయూత నందించే కార్యక్రమాల్ని చేపట్టడం - ఇలా.... కమ్యూనికేషన్లకు సంబంధించినంత వరకూ ఈ 'ఐటి' యుగంలో దేశాల మధ్య హద్దులు చెరిగిపోయాయి. గతంలో తన ఊరూ, తన ప్రాంతానికి సంబంధించిన వార్తలూ, విశేషాలపై మాత్రమే ఆసక్తి చూపించే సామాన్యుడు నేడు ప్రపంచ స్థాయి విషయాలపై చదువుతున్నాడు. చర్చిస్తున్నాడు. దీనితో కళాకారుడి పరిధి మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో 'భావ ప్రకటనా స్వేచ్ఛ' ఆలోచించాల్సిన అంశం.

ఈ వెబ్‌సైట్లో - ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ అంశం మీద పలు గొప్ప కార్టూన్లు ఉన్నాయి. అన్నీ ఎంతో ఆలోచనల్ని రేకెత్తిస్తాయి. అందు



Plantu (France)



Mileta Miloradevic (Serbia)



Jurij Kosobukin (Ukraine)



Nastase Leonte (Romania)




Nicolae Ionita (Romania)



Alen Lauzan (Cuba)



Clive Collins (England)



Kazanevsky (Ukraina)



Pavel Botezatu (Romania)



Haviz Nesiroglu (Azerbaijan)

లో కొన్నింటిని ఇక్కడ చూడండి. ఇంటర్‌నెట్ ద్వారా కమ్యూనికేషన్లు విస్తృతమయిన నేపథ్యంలో - కొన్ని దేశాలు వెబ్‌సైట్‌లను సెన్సార్ చేస్తున్నాయి. ఈ చర్యలను దృష్టిలో పెట్టుకుని - కెనడా నేషనల్ ప్రెస్‌క్లబ్ వారు "ఇంటర్‌నెట్ - ఫ్రీడం ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ - యాక్సెస్ ఇష్యూస్" అనే థీమ్‌తో కార్టూన్ల పోటీ ప్రకటించారు.

మొత్తం మూడు బహుమతులుంటాయి. విజేతకు 1500 కెనెడియన్ డాలర్లూ, ట్రోఫీ, కెనెడియన్ యునెస్కో ప్రశంసా పత్రమూ ఇస్తారు. రెండవ బహుమతి 750 డాలర్లూ, మూడవ బహుమతి 500 డాలర్లు. పది మందికి ప్రశంసా పత్రాలు బహూకరిస్తారు.

210-292 మిల్లీ మీటర్ల సైజులో మూడుకి మించకుండా - రంగులూ లేదా నలుపు తెలుపులో పంపాలి. 02-04-04 తేదీలోగా అందేలా ఒరిజినల్ కార్టూన్లు లేదా ఈ-మెయిల్ ద్వారా పంపించాలి. కార్టూన్లు వెనక్కి తిప్పి పంపరు.

కార్టూన్ వెనక పేరు, చిరునామా, ఫోన్ నెంబరు, ఫ్యాక్సు నంబరు, ఈ-మెయిల్ ఐడి రాయాలి. కాప్షన్లు ఏ భాషలో రాసినా ఇంగ్లీషు/ఫ్రెంచ్/స్పానిష్ అనువాదం జతపరచాలి. ఆ కార్టూన్ గీసేందుకు దోహదపడిన అంశాన్ని గురించి వివరణ జతపరచాలి. మరిన్ని వివరాలకు combroad1@rogers.com కు ఈ-మెయిల్ చేస్తే తెలియజేస్తారు.

కార్టూన్లు పంపించాల్సిన చిరునామా : 4th NPC International Editorial Cartoon Competition, 150 Wellington Street, Ottawa, Ontario, Canada. K1P 5A4, Tel: 613 233 5641. e-mail : combrad1@rogers.com

అంతర్జాతీయ కార్టూన్ పోటీల వివరాలు లభించే మరికొన్ని సైట్లు:

www.inrancartoon.com

www.fewfew.com

www.karikaturievi.com

*- సాయిరాం ఆకుండి (విశాఖపట్నం)*

***(ఈ సంచిక అందే సమయానికి ఈ పోటీ ముగింపు తేదీ అయిపోతుందని తెలిసినా, భవిష్యత్తులో మన కార్టూనిస్టులకి ఉపయుక్తంగా ఉంటుందని ఆశిస్తున్నాం. - సం.)***

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

12 సంచికలకు :: రు. 216 మాత్రమే!
(రు. 24 ఆదా!)
24 సంచికలకు :: రు. 408 మాత్రమే!
(రు. 72 ఆదా!)
36 సంచికలకు :: రు. 612 మాత్రమే!
(రు. 108 ఆదా!)
48 సంచికలకు :: రు. 816 మాత్రమే!
(రు. 144 ఆదా!)
60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!
(రు. 180 ఆదా!)
100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!
(రు. 500 ఆదా!)
జీవిత చందా : రు. 6000 మాత్రమే!

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
60 సంచికలకు
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :* US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :.................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ..............................................................

.........................................................................................

.........................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs.................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **40/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**55/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

137

1-9-286/3,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID : ..................................................................

# రచన శాశ్వత నిధి

**ఈ** ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే 'సాయం' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

\- సంపాదకుడు



## కార్టూన్ పోటీ న్యాయనిర్ణేతల విశ్లేషణ

# ప్రపంచంలో ఉన్నవి కేవలం ఏడు జ్యోకులేనా!?

**హా**స్య కథలూ, జ్యోకులూ, చమత్కారాలు రాసే ఒక ఆసామి "ప్రపంచంలో కేవలం ఏడు జ్యోకులే ఉన్నాయి. అన్ని జ్యోకులూ - ఆ ఏడు జ్యోకుల అనుకరణలే, కారెక్టర్స్‌లో, సిచ్యుఏషన్‌ల లో కాస్త మార్పులు తప్ప" అని తేల్చి చెప్పాడు. ఆ ఆసామి పేరు తెలీదు కానీ తప్పకుండా ఇంగ్లీషు వాడే!

ఇంగ్లీషు వాడికే ఏ శాస్త్రాన్నైనా ఒక వృత్తం గీసి అందులోనే పడేడువు అనే అలవాటుంటుంది, అంతటితో ఆగక ప్రతి శాస్త్రానికీ ఒక పద్ధతీ, కొన్ని నిబంధనలూ, ఇంకొన్ని సూత్రాలూ, మరింకొన్ని పరిమితులూ కల్పించి, ఈ శాస్త్రమంతా ఇంతే అని సిద్ధాంతీకరించడం వాడికి వెన్నతో పెట్టిన విద్య. ఆ తరువాత వాడు సృష్టించిన పరిమితులు వాడే దాటి పోయి అందర్నీ ఆశ్చర్యంలో ముంచేసి నోబెల్ ప్రైజులూ గట్రా అందుకుంటూ ఉంటాడు. ఏది ఏమైనా "ప్రపంచంలో కేవలం ఏడు జ్యోకులే ఉన్నాయ్" అన్న ఆసామి తప్పకుండా మన తెలుగువారి కార్టూన్లు చదివుండడు - ముఖ్యంగా బాపూ, జయదేవ్, మోహన్, చంద్రగార్ల కార్టూన్లు అస్సలు చదివుండడు. (చదివుంటే "ప్రపంచంలో జ్యోకులన్నీ కేవలం తెలుగు కార్టూన్లకే పరిమితం" అనుండేవాడేమో). దీనికి కారణం 'రచన'లాంటి పత్రిక సబ్‌స్క్రిప్షన్ తీసుకోకపోవడం ఒక కారణమైతే తెలుగు రాకపోవడం దానికింకో కారణం.

తెలుక్కార్టూన్లకు పరిమితులూ, సూత్రాలూ లేవు, అవి ఏమైనా చేయగలవు, ఎంతెత్తుకైనా ఎదగ్గలవు, కొన్ని ముసి ముసి నవ్వుల్ని మెరిపిస్తే, కొన్ని పకపకల్ని పండిస్తాయి. ఇంకొన్ని 'అబ్బా!' అని పొరకుడ్ని ఢంగైపోయేలా చేస్తే, మరింకొన్ని పాఠకుడ్ని ఆలోచనల్లో పడేస్తాయి.

*తలుపు గొళ్ళెం,*
*హారతి పళ్ళెం,*
*గుర్రపు కళ్ళెం -*
*కాదేదీ కార్టూన్కనర్హం!*
*ఔనౌను నవ్వులనర్ఘం!*

*కార్టూన్ పోటీలో ప్రథమ బహుమతి (రు. 1,500/-) పొందిన కార్టూన్*



-అని రకరకాల కార్టూన్లు, విభిన్న విషయాల మీద గీయడం తెలుగువాడికే చెల్లింది. నేనిలా భావించడానికి నాకు తెలుగు తప్ప వేరే భారత ప్రాంతీయ భాషలు రాకపోవడం కారణం కాదు.

***Laughter is the best Medicine, but was expired years ago.***

బాపుగారు తెలుగు కార్టూన్లకొక అర్థాన్నీ, పరమార్థాన్నీ కల్పించారు. తెలుగు కార్టూన్ రంగాన్ని వారు ఉన్నత శిఖరాలకు చేర్చారు. తెలుగు కార్టూనిస్టులందరూ ఆయన శిష్యులే! తెలుగు కార్టూన్ రంగం స్థానభ్రంశం పొందకుండా చూసుకోవడం మన కార్టూనిస్టులందరి బాధ్యత. అదే ఏకలవ్యశిష్యులమైన మనం బాపుగారికిచ్చే బొటనవేలు. తెలుగు కార్టూన్లకొకప్పుడున్న గౌరవం తగ్గుతూ వచ్చింది. అవి నవ్వించడం మానేసి నవ్వుల పాలవడం జరిగింది. ఎందుకిలా అయ్యింది? తెలుగులో నేడు గొప్ప కార్టూనిస్టులు లేరని కాదు. గొప్ప కార్టూన్లు మాత్రమే కరువైపోయాయి!

కథల పోటీలూ, కవితల పోటీలూ ఎన్నో చూసాము. కథల్లో, కవితల్లో ఎన్నో ఎవల్యూషన్లూ, మరెన్నో రెవల్యూషన్లూ చూసాము. కథలు చదివేవార్ని, కవితలు చదివేవార్ని చూసాము, కానీ కార్టూన్లు చదవని వార్ని మాత్రం ఎక్కడా చూసుండము. ప్రతి పాఠకుడూ కార్టూన్ ఇష్టుడే! మరి కార్టూన్ల పోటీలు పెట్టి కార్టూనిస్టులను ప్రోత్సహించే సన్నాహం ఎవరూ చేపట్టకపోవడం విలపించదగిన విషయం. కార్టూన్లలో హాస్యం, నాణ్యత ఎక్స్‌పైర్ అవడానికి కారణం ప్రోత్సాహం లేకపోవడం.

వెండి తెర, బుల్లితెర విజృంభించి పత్రికల సర్క్యులేషన్ని మింగేసినట్టుగా సినిమా వాళ్ళ గాసిప్‌లు కార్టూన్లని కర కర నమిలేసాయి. పత్రికలు సన్నబడ్డాయి. కార్టూన్లు పలచబడ్డాయి. సరైన ప్రోత్సాహం ఉంటే ఎన్నో గొప్ప కార్టూన్‌లు వెలుగులో కొస్తాయి అన్న ఆశతో ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడ్డం చేతకాక, ఈ పోటీ బాధ్యతని స్వీకరించడం జరిగింది. ఇలాంటి పోటీలు తెలుక్కార్టూన్లకున్న గత వైభవాన్ని తిరిగి సంపాదిస్తాయని నా నమ్మకం.

మంచి సాహిత్యానికెప్పుడూ పెద్ద పీట వేసే 'రచన' శాయిగారు, మొదట్నుండీ కార్టూన్లకు ప్రత్యేక స్థానం కల్పిస్తూ వస్తున్నారు. "రచన కార్టూన్లు" అనే పుస్తకం ప్రచురించీ కార్టూన్లకున్న గౌరవాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నారు. అడిగిందే తడవుగా ఈ పోటీకి ఆనందంగా స్వాగతం పలికారు. వారి సలహాలతో, సూచన్లతో ఈ పోటీని నిర్వహించడం జరిగింది. కార్టూన్లని ప్రోత్సహించడానికి 'రచన' ఎప్పుడూ సిద్ధమే అని నిరూపించారు. ఈ పోటీ యొక్క మౌలిక ఉద్దేశ్యం తెలుగు కార్టూనిస్టులని ప్రోత్సహించి వారి చేత గొప్ప కార్టూన్లు గీయించడమే! మేమిందులో విజయం సాధించామని పోటీకి వచ్చిన కార్టూన్లు కరాఖండీగా తేల్చి చెప్పేసాయి. కార్టూనిస్టుల అండ ఉంటే ఇలాంటి పోటీలు ముందు ముందు మరెన్నో నిర్వహించాలని మా ఆలోచన.

చదివితే కార్టూన్, కామిక్ పుస్తకాలే చదవాలి. చూస్తే కార్టూన్ సినిమాలే చూడాలని భీష్మించిన నా వైఫ్ తనూజ; కార్టూన్లలో పుట్టి, కార్టూన్లలో పెరిగి, కార్టూన్లే ఊపిరిగా బ్రతుకున్న మిత్రుడు, 'సైలెన్సర్' శ్రీనివాసు మరియు నేనూ కలిసి ఈ పోటీకి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించడం జరిగింది.

కార్టూన్లనేవి కేవలం నవ్వించడానికీ, నిజాన్ని కొత్త కోణంలో చూపెట్టి చదువరులను ఆలోచనల్లో పడేయడానికే అని మా ముగ్గురి అభిప్రాయం. ఈ విషయాల్నే దృష్టిలో పెట్టుకుని ప్రతి కార్టూన్‌కి ఎవరికి వారే పాయింట్స్ ఇచ్చుకున్నాము.

అందరి పాయింట్స్ కూడాక, ఎన్నో ఆర్గుమెంట్స్, ఎంతో ఎనాలిసిస్ చేసి, ప్రైజ్ విన్నింగ్ కార్టూన్లను ఎంపిక చేయడం జరిగింది.

కార్టూన్ల మీద విశేష జ్ఞానం కలిగి, కార్టూన్లను ఎంతో విశ్లేషించగల ఒక పాఠకురాలు; 'మేమే కార్టూన్లు' అన్న గర్వం ఉన్న ఇద్దరు కార్టూనిస్టుల సమూహ అభిప్రాయాల రిజల్టే ఈ పోటీ ఫలితాలు. మా ఈ సెలక్షన్ ప్రాసెస్‌లో ఎన్నో అంశాలు మా దృష్టిలో కొచ్చాయి, మరెన్నో అంశాల మీద రాత్రీ, పగలూ గుండెలు బాదుకొని చర్చించుకోవడం జరిగింది, అన్ని అంశాలనూ ఇక్కడ ప్రస్తావించడం భావ్యం కాదు కాబట్టి, నేటి తరం కార్టూనిస్టులకు తోడ్పడే కొన్ని విషయాలను ఇక్కడ పొందుపరుస్తాను.

*"Cartoonign is a Serious business"*

కార్టూన్లలో సీరియస్‌నెస్ ఉండకూడదు, కానీ కార్టూనిస్టుల్లో కార్టూన్‌లు గీసేప్పుడు చాలా సీరియస్‌నెస్ ఉండాలి, ఐడియాలు తయారు చేసేప్పుడు మాత్రం చిలిపితనం, పరిహాసం, తుంటరితనం మెండుగా ఉండాలి. అసలు కార్టూనిస్టంటే ఒక తుంటరి రచయిత, ఒక కొంటె ఆర్టిస్టు, లెన్సు విరిగిన ఒక ఫొటోగ్రాఫరు. వీరి ముగ్గురికీ పొత్తు కుదిరి కార్టూన్ పండాలి అంటే, కార్టూనిస్టులో చాలా సీరియస్‌నెస్ అవసరం.

కార్టూనిస్టులో ముగ్గురు వ్యక్తులున్నట్టుగానే కార్టూన్‌లలో కూడా చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. 20 శాతం అందమైన ఊహ, 15 శాతం రచన, 40 శాతం డ్రాయింగ్, 30 శాతం హాస్యం, 20 శాతం వ్యంగ్యం ఉంటాయి, శాతాలు 100 దాటాయిగా! అదే కార్టూనంటే! ఏ రూల్స్ వర్తించవు. సృజనాత్మకత పరిధి దాటడమే కార్టూనంటే!

ఈ పోటీని చాలా సీరియస్‌గా తీసుకుని, పాఠకుల్లో సీరియస్‌నెస్‌ని తగ్గించాలని ప్రయత్నించీ, విజయం సాధించిన హరి, సాయికృష్ణ, గోపాలకృష్ణ, మురళీ, కామేష్, కృష్ణకిషోర్‌లకు అభినందనలు! అలాగే ప్రోత్సాహక బహుమతులు పొందిన మిగతా కార్టూనిస్టులందరికీ ప్రత్యేక అభినందనలు!

## కార్టూన్ పోటీలో ద్వితీయ బహుమతి (రు. 1,000/-) పొందిన కార్టూన్




**మాటలు లేక పోవడమే కార్టూన్ కాదు:**

కేవలం కాప్షన్ లేకపోవడమే కార్టూన్ అనేది ఒక తప్పుడు అభిప్రాయం. మాటలున్న కార్టూన్‌లూ కార్టూన్‌లే! పోటీకి వచ్చిన కొన్ని కార్టూన్‌లు కావాలని మాటలు మింగేసి గీసినట్టుగా ఉన్నాయి. ముందుగా చెప్పుకున్నట్టు కార్టూన్లకి రూల్సు, రెగ్యులేషన్స్ ఏవీ లేవు. నవ్వును పండించే ఏ నాలుగ్గీతలైనా, మాటలైనా కార్టూన్లే!

యూరప్, జపాన్, మిడిలీస్ట్ దేశాల్లో ఇంగ్లీషు మాట్లాడరు. అందుకే అక్కడి ఇంటర్‌నేషనల్ కార్టూన్ పోటీలూ, ప్రదర్శనలు నిర్వహించే సంస్థలు, కార్టూన్‌లు ఒక దేశానికీ, ఒక రీజన్‌కీ, ఒక భాషకి పరిమితం అవకూడదన్న ఆలోచనతో కాప్షన్‌లెస్ కార్టూన్లనే ఆహ్వానిస్తాయి. అది చూసి మనం కూడా కాప్షన్‌లెస్ కార్టూన్లే గీయాలనే ఆలోచన చాలా తప్పు, తెలుగులో మనకా అవసరం లేదు. మాటల్లోనూ హాస్యాన్ని పండించవచ్చు. కానీ కేవలం మాటల్లోనే హాస్యాన్ని చొప్పించడం కూడా తప్పే! మాటలూ, గీతలూ రెండింటిలో హాస్యాన్ని సృష్టించడం మంచి పద్ధతి.

**మనకెంత తెలుసో అంతే గీస్తాము:**

కార్టూనిస్టులకు ఇన్ఫర్‌మేషన్ అనేది చాలా అవసరం. ఎంత ఎక్కువ ఇన్ఫర్‌మేషన్ ఉంటే అంత ఎక్కువగా వివిధ సబ్జెక్టుల మీద కార్టూన్లు గీయగలం. పుస్తకాలు చదవాలి, లైబ్రరీలకు వెళ్ళాలి, తోటి కార్టూనిస్టులతో కార్టూన్లకు సంబంధించిన విషయాలు చర్చిస్తూ ఉండాలి. విశేషాలను షేర్ చేసుకోవాలి. వర్ధమాన కార్టూనిస్టులెప్పుడూ, ఔత్సాహిక కార్టూనిస్టులకు సలహాలిస్తూ, సహకరిస్తూ ఉంటారు. జయదేవ్ గారు, నేడు ఆంధ్రజ్యోతి డైలీ కార్టూనిస్టు శంకర్‌గారు సూచన్లిస్తూ ప్రోత్సహించడం వల్లే నేనూ ఒక కార్టూనిస్టునవగలిగాను.

చాలామంది కార్టూనిస్టులు ఇంటర్నేషనల్ కార్టూన్ ఎగ్జిబిషన్‌లకూ, పోటీలకూ తమ కార్టూన్‌లు పంపడం మొదలెట్టాక, తెలుగు కార్టూన్‌లు గీయడం మానేస్తున్నారు. ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొనడం చాలా హర్షించదగిన విషయమే అయినా, తెలుగు పాఠకులకూ తమ నవ్వుల్ని పంచి, రచ్చ గెలిచినట్టు, ఇంటా గెలిస్తే అందరికీ ఆనందం!

ఈ కార్టూన్ పోటీలో పాల్గొని జయప్రదం చేసిన కార్టూనిస్టులందరికీ పేరు పేరునా కృతజ్ఞతాభినందనాలు!